ప్రజాశక్తి

శుక్రవారం 8 నవంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విద్యుత్ ఉప కేంద్రాలకు సిఎం శ్రీకారం

వర్చువల్‌గా మైలవరంలో ప్రారంభోత్సవం, పెడన, గన్నవరంలో శంకుస్థాపన

రాజధాని ప్రాంతం నుండి మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - పెడన, గన్నవరం, మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఎపి ట్రాన్స్‌కో టాన్స్‌కో ఆధ్వర్యాన రాష్ట్రంలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఎపి సిఆర్‌డిఎ పరిధిలోని గుంటూరు జిల్లా తాళ్లాయపాలెం (రాజధాని అమరావతి ప్రాంతం) నుండి సిఎం చంద్రబాబు వర్చువల్‌గా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా కృష్ణాజిల్లా పెడనలో రూ.48.64 కోట్లతో 132 కెవి విద్యుత్ స్విచ్చింగ్ కేంద్రం, గన్నవరం విమానాశ్రయంలో రూ.30.65 కోట్లతో 11/132 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలో రూ.20.78 కోట్లతో నిర్మించిన 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆక్వా రైతుల విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా, విమానాశ్రయ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పెడన, గన్నవరంలో సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెడన నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ మాట్లాడుతూ పెడన ప్రాంతంలో 4 వేల మంది ఆక్వా రైతులకు లో వోల్టేజి సమస్యలు తొలగిపోవడంతోపాటు, 54 వేల ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతామని చెప్పారు. భవిష్యత్తులో మచిలీపట్నం పోర్టు, ఇండస్ట్రియల్ విద్యుత్ అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. అలాగే గన్నవరం 132 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటుతో 3 మండలాల్లో 3.5 లక్షల మంది వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంఎల్‌ఎ కాగిత కృష్ణ ప్రసాద్, ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎపి సిపిడిసిఎల్ ఎస్‌ఇ సత్యానందం, ఎపి ట్రాన్స్‌కో ఎస్‌ఇ భాగ్యరాజ్, నడుపూరు సర్పంచ్ చీర్ల అనూష పాల్గొన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం (తోటమూల) సబ్ స్టేషన్ ఆవరణ నుండి ట్రాన్స్‌కో డిఇలు ఎం.కిరణ్, టి.శ్రీనివాసులు, ఎపి సిపిడిసిఎల్ గుణదల ఇఇ పి.హరిబాబు, డిఇఇ రామ్మూర్తినాయుడు, ఎఇ ముసలి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ విమానాశ్రయంతోపాటు విజయవాడ రూరల్, గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని 3.5 లక్షల విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

మైలవరం నుండి ఎంఎల్‌ఎ వసంత వెంకట కష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇక నుండి మైలవరం, జి.కొండూరు పట్టణ, గ్రామ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, విజయవాడ ఆర్‌డిఒ సిహెచ్.చైతన్య, తహశీల్దారు బాలకృష్ణా రెడ్డి, సర్పంచ్ జి.మంజుభార్గవి, ట్రాన్స్‌కో ఎస్‌ఇ ఎ.మురళి మోహన్, ఎంపిపి ఐ.ప్రసన్న రాణి, డిఇఇ వసంతరావు, ఎడిఇ సుధాకర్, ఎఇ రమేష్, సబ్ ఇంజినీర్ నటరాజ్, స్థానిక టిడిపి నాయకులు అక్కల రామ్మోహనరావు (గాంధీ), నూతులపాటి బాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మైలవరంలో ఇన్చార్జి కలెక్టర్ మీనా, ఎంఎల్‌ఎ వసంత

పెడనలో కలెక్టర్ డికె.బాలాజీ, ఎంఎల్‌ఎ కాగిత

ఎంఎల్‌సి ఓట్ల దరఖాస్తుల్లో

43 వేల డబుల్ ఎంట్రీలు తొలగింపు

◆ఓట్ల కోసం 3,00,587 మంది దరఖాస్తు ◆బరి నుండి తప్పుకున్న వైసిపి



ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఓటర్ల నమోదు ప్రక్రియ బుధవారం సాయంత్రంతో ముగిసింది. మొత్తం 3,43,770 దరఖాస్తులు రాగా, వీటిలో దాదాపు 43 వేల డబుల్ ఎంట్రీలను తొలగించిన తర్వాత గురువారం తుది జాబితాలను అధికారులు ప్రకటించారు. తాజా సమాచారం ప్రకారం మొత్తం 3,00,587 దరఖాస్తులను పరిశీలనకు తీసుకున్నారు. వీటిలో ఆన్‌లైన్ ద్వారా 2,83,433 దరఖాస్తులు, ఆఫ్‌లైన్ ద్వారా 17,155 దరఖాస్తులు ఉన్నాయి. అత్యధికంగా గుంటూరు జిల్లా నుంచి 93,908, ఎన్టీఆర్ జిల్లా నుంచి 62,069 దరఖాస్తులు వచ్చాయి. కృష్ణా జిల్లా నుంచి 55,847, బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజక వర్గాల నుండి 21,414, ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూర్ నియోజకవర్గాల నుంచి 15,158, పల్నాడు జిల్లా నుంచి 52,191 దరఖాస్తులు అందాయని అధికారులు గురువారం రాత్రి తెలిపారు. ప్రతి జిల్లా నుంచి సగటున 10 శాతం దరఖాస్తులను డబుల్ ఎంట్రీలుగా గుర్తించారు. కొంత మంది ఆన్‌లైన్‌లో వేర్వేరుగా ఎక్కువ దరఖాస్తులు చేసినట్లుగా ఎన్నికల కమిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించిందని అధికార వర్గాలు తెలిపాయి. అలాగే దరఖాస్తుల పరిశీలనను ఇప్పటికే అధికారులు ప్రారంభించారు. బిఎల్‌ఒలు, రెవెన్యూ అధికారులు ఇళ్లకు వెళ్లి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. ఇప్పటివరకు కేవలం 6394 దరఖాస్తులను ఆమోదించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పరిధిలో 2,68,029 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆఫ్‌లైన్‌లో దాఖలు చేసిన వాటిలో ఇప్పటి వరకు కేవలం 728 దరఖాస్తులను మాత్రమే ఆమోదించారు. ఇంకా 16,427 పెండింగ్‌లో ఉన్నాయి. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో దాదాపు 2.50 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా, మూడు లక్షల వరకు నమోదు కావడంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు కీలక భూమిక పోషించారు. ప్రధాన పోటీదారులుగా ఉన్న అభ్యర్థులు కెఎస్ లక్ష్మణరావు (పిడిఎఫ్), ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (టిడిపి) ఎక్కువ మందిని చేర్పించగలిగారు. వైసిపి నుంచి పి.గౌతం రెడ్డి (వైసిపి) అనుచరులు, పార్టీల కార్యకర్తలు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటర్ల నమోదుకు ప్రచారం చేశారు. అయితే ఈ ఎన్నికల నుంచి తప్పుకుంటున్నట్లుగా వైసిపి రాష్ట్రనేతలు గురువారం తాడేపల్లిలో ప్రకటించారు. దరఖాస్తుల పరిశీలన తరువాత ఈనెల 23న డ్రాఫ్టు నోటిఫికేషన్ జారీ చేస్తారు. డిసెంబరు 9 వరకు అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు చేపడతారు. డిసెంబరు 30న తుది జాబితా ప్రచురిస్తారు. కొన్ని ప్రాంతాల్లో టెన్తు, ఇంటర్ సర్టిఫికెట్లు తప్పని సరిగా ఉండాలన్న షరతుతోపాటు ధృవపత్రాలపై గెజిటెడ్ అధికారి ధృవీకరణ తప్పనిసరని షరతు పెట్టడం వల్ల కొంతమంది దరఖాస్తు చేయలేకపోయారని తెలిసింది. టెన్తు, ఇంటర్‌తో సంబంధం లేకుండా 2021కి ముందు డిగ్రీ పూర్తయినట్లు ధృవపత్రాలు ఉంటే సరిపోతుందని ఉన్నతాధికారులు స్పష్టం చేసినా కొన్ని చోట్ల అవగాహన లోపం వల్ల దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిసింది.

విజయవాడలో జరిగిన మెడికల్ రిప్‌ల ధర్నాలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

మెడికల్ రిప్‌లకు కనీస వేతనాలు చెల్లించాలి

ధర్నాలో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు — వార్త మెయిన్‌లో

సమావేశంలో ఎంపి శివనాథ్, కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ అభివృద్ధిపై ఎంపి శివనాథ్ సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల క్షేమమే ధ్యేయంగా, విజయవాడ అభివద్ధే లక్ష్యమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఎంపి శివనాథ్ గురువారం విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ ధ్యానచంద్ర... పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విజయవాడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, డ్రైనేజి వ్యవస్థ, తాగునీటి సరఫరా, స్పోర్ట్స్ స్టేడియం అభివద్ధికి కావాల్సిన సౌకర్యాలు తదితర అంశాలను ఎంపికి వివరించారు.

సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులా ?

వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వాన్ని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ విమర్శించారు. నగరంలోని సిపి కార్యాలయం వెలుపల గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సోషల్ మీడియా కార్యకర్తలు, వైసిపి నేతలపై జరుగుతున్న దాడుల గురించి డిసిపికి ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే అక్రమ కేసులు తొలగించాలని, దాడులను ఆపాలని కోరారు. నందిగామ నియోజకవర్గం పెండ్యాలలో 150 మందికి నోటీసులిచ్చారని, అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. సోషల్ మీడియా కార్యకర్తలకు తాము అండగా ఉంటామన్నారు. వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. వైసిపి సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ 90 మంది మహిళలకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించడం తప్పా అని అన్నారు. వైసిపి సోషల్ మీడియా వింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి మాట్లాడుతూ తిరువూరులో ఇద్దరు విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. ఎంఎల్‌సి రహుల్లా పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న దేవినేని అవినాష్, చిత్రంలో వెలంపల్లి, విష్ణు, ఎంఎల్‌సి రహుల్లా తదితరులు

కేన్సర్ 3.0 సర్వేపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కేన్సర్ 3.0పై గురువారం నగరంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.వి.రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించడం ద్వారా చికిత్స సులభతరం అవుతుందన్నారు. అవగాహన ర్యాలీ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఏలూరు లాకులు వరకూ కొనసాగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిడి-సిడి కార్యక్రమం అధికారి డాక్టర్ మాధవీ నాయుడు పాల్గొన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థిని కేన్సర్ అవగాహన గేయం పాడి ఆలోచింపచేసింది. ఈకార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ డాక్టర్ బి.సి.కెనాయక్., ప్రభుత్వాస్పత్రి సిఎస్ ఆర్ఎంఒలు డాక్టర్ పద్మావతి, డా.శోభరాణి, డాక్టర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ కుటుంబ న్యాయస్థానం, ఖమ్మం
MATOP No. 354/2023

బిట్వీన్ :
1) వేము మణిమ్మ
2) వేము ప్రశాంత్‌కుమార్
3) దామాల కల్పన
4) బండి సంపూర్ణ
5) చింతమల కాంతకుమారి ... క్లయిమ్ పిటీషనర్స్

మరియు

1) ఎన్.కృష్ణపాణి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

నోటీసు

R1 : ఎన్.కృష్ణపాణి, తండ్రి : కాంతారావు, వయస్సు 38 సం॥లు, వృత్తి : డ్రైవర్ ఆఫ్ లారీ బేరింగ్ నెం. AP 16 TJ 6318 నివాసం : 1-4, విస్సన్నపేట గ్రామం అండ్ మండలం, కృష్ణాజిల్లా.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్ రెస్పాండెంట్ నెం.1 అయిన మీపై మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టువారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 29-11-2024న వాయిదా వున్నది. ఆ రోజున మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ ది. 29-11-2024న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

శీలం చెన్నారెడ్డి,
పాలవెల్లి వెంకటేశ్వర్లు,
న్యాయవాదులు, ఖమ్మం.
సెల్ : 9849330200

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
H.M.O.P.No.124 OF 2024

Between:
Jakkapalli Rakesh ......Petitioner
AND
Jakkapalli Laxmi Tirupathamma @ Bola Laxmi Tirupathamma ......Respondent

NOTICE

To
Jakkapalli Laxmi Tirupathamma @ Bola Laxmi Tirupathamma, W/o.Rakesh, age 26 years, Occ: Housewife, R/o.H.No.10-55, Thurpu Bazar, Penuganchiprolu Village and Mandal, NTR District, A.P.

That the petitioner filed the above HMOP for restitution of conjugal rights before the Hon'ble Court. The same is posted on 25-11-2024 for your appearance.

Hence you are hereby directed to appear before the above said Court at **10.30 A.M on 25-11-2024** either in person or through your counsel, else matter will be heard in your absence.

//By order of the court//

G.V.K. MANOHAR RAO
J. PADMANABHA RAO
Advocates for petitioner
Kothagudem
Kothagudem
Date: 07-11-2024 Bhadradri Kothagudem Dist. T.S.

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో O.S No: 400/2014

బిట్వీన్ :-
సుంకర అనూప్......... వాది
మరియు
నర్రా ఉమామహేశ్వరమ్మ (డెయిడ్) మరియు ఇతరులు.......... ప్రతివాదులు

టు,
5వ ప్రతివాది : చింతల శివ ప్రసాద్, తండ్రి లేటు శ్రీనివాసరావు, చిరునామా: డోర్ నెం: **50-16-5**, గంగి రెద్దుల దిబ్బ, గుణదల, విజయవాడ.
8వ ప్రతివాది: గంటా కాశీఅన్నపూర్ణ, డాటర్ ఆఫ్ :నర్రా ఉమామహేశ్వరమ్మ, భర్త వెంకటేశ్వర రావు, గంగి రెద్దుల దిబ్బ, గుణదల, విజయవాడ.

పై నెంబరు దావా లోని 5వ ప్రతివాది మరియు 8వ ప్రతివాదులకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొనకుండా తిప్పిపంపిన కారణం చేత, ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేస్తూ పై 5వ ప్రతివాది మరియు 8వ ప్రతివాదుల హాజరు నిమిత్తం ది.25-11-2024నకు వాయిదా వేసినారు. సదరు 5వ, ప్రతివాది మరియు 8వ ప్రతివాదులు మీరు స్వయం గానీ, లేదా మీ తరుపున న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టు వారి ఎదుట ది.25-11-2024 వ తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 25-11-2024

ఇట్లు: యం. సురేష్
వాది తరపు న్యాయవాది
రామా నగర్, విజయవాడ-3.

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
EPNo:50/2016 in Os No. 380/2014

Between:-
Monditoka Manikayamma ... DHR
And
1.Pallepogu Mariyamma(Died)
2.Koluku Lakshmi 3.Marapaka Mery
4.Uppelli Vijayakumari 5.Mesala Devamma 6.Kuraganti Swarajayam
7.Moglicharla Jayamma ... J.Drs
(J.Drs 2 to 7 are added as per Orders Dated 1-12-2015 in IA No:505/2015)

పై నెంబరు EP నందు DHR యొక్క బాకీ ఖర్చుల వగైరాలు రాబట్టు కొనుటకు గాను 1st JDR యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా అటాచ్ మెంటు ఆస్తి పై కోర్టు వారి ఎదుట ది, 22-11-2024వ తేదీ ఉదయం గం. 10.30.ని.లకు మొదలుకొని వేలం జరపబడును. ఎవరైన ఆస్తిని పాడదలచిన వారు పైన తెలుపబడిన తేదీన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై పాడు కొనవచ్చును. కావున తెలియజేయట మైనది. వేలం కావలసిన షెడ్యూలు దాఖలా ఆస్థి వివరములు:

Seri Dry Land of ac 0.75 cents out of Ac. 4.90 cents in R. S.No.40 Situated in Somavaram Village, Nandigama subregistry, Krishna district at present NTR District.
East:Land of Malineedi Sugu sarvani and Maddiboina Chandra Kanthamma
South :Land of Munaganti Ramdasu
West:Land of Jillepalli Yesupadam and Malineedi Suguna sarvani
North:Land of Medara Ramulamma

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

DHR కిమ్మత్తు :రూ.5, 02,000/-
అమీనా కిమ్మత్తు : రూ. 3,05,104/-
వేలం తేదీ:22-11-2024
సమయం:ఉదయం గం. 10.30.ని.లకు.

ఇట్లు
భండారు శుభాకరరావు
నందిగామ **న్యాయవాది, నందిగామ.**
ది.7-11-2024. **సెల్ :9848316059**

NAME CHANGE

I, **POLISETTY KOTESWARA RAO** (Old name) Resident of D.No : 33/15, 2nd line, Shanthi nagar, Anasagaram, Nandhigama, Krishna District - 521185, Andhra Pradesh. I have changed my name as **POLISETTY VARUN** (New name) **S/o Polisetty Pullarao**. Hereafter my name is known as **POLISETTY VARUN** (New name).

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. No. 110/2019

బిట్వీన్ :
కంచర్ల రంగారావు ....వాది
మరియు
కోనేరు సాంబశివరావు, వగైరాలు ... ప్రతివాదులు

టు,
3వ ప్రతివాది :
కొల్లి విజయ కృష్ణవేణి, తండ్రి : కోనేరు సాంబశివరావు, డోర్ నెం. 1-126, వేణుగోపాలస్వామి గుడివీధి, గోసాల, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా
4వ ప్రతివాది : పోలవరపు విజయలక్ష్మి, భర్త : వెంకట కృష్ణారావు, తండ్రి : కోనేరు సుబ్బారావు, నివాసం : 8-2-269/ఎ/2, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్.

పై నెంబరు దావా నందు మీ హాజరు నిమిత్తం ది. 25-11-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది. 25-11-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలసినదిగా తెలియపరచటమైనది. పై తేదీన మీరు కోర్టువారి ఎదుట హాజరు కాని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 25-11-2024

ఇట్లు
ముప్పల జయప్రకాష్,
న్యాయవాది,
9-43-20, అప్పలస్వామివీధి,
మహంతిపురం, విజయవాడ-1.
తేది : 7-11-2024 **సెల్ : 98480 75114.**

నున్న పిఎస్‌ను తనిఖీ చేసిన సిపి

ప్రజాశక్తి - విజయవాడ : నున్న పోలీస్ స్టేషను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెడు నడత కలిగిన వ్యక్తుల వివరాలు, ఈ పహారా బీట్ల, సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చెడు నడత కలిగిన వ్యక్తులపై తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. నున్న సిఐ కష్ణ మోహన్ పాల్గొన్నారు.

విఎంసి కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం మాచవరం పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

సమన్లు
IN THE COURT OF THE VII ADDL. DISTRICT COURT, VIJAYAWADA
O.S. NO. 97/2019

Between :
Smt. Narra Koteswaramma .... Plaintiff
And
Mohammad Abbas Hussain & others ..... Defendents

1st Defendent :
Mohammad Abbas Hussain, S/o Late Davood, R/o D.No. 31-15-8, Flat No. 103, Dhanalakshmi Grand Apartments, Gunadala, Vijayawada-4.

పై నెంబరు దావా నందు 1వ ప్రతివాది వారి కోర్టు హాజరు నిమిత్తం ది. 2-12-2024 తేదీనకు వాయిదా యుండివున్నది. కావున ది. 2-12-2024 తేదీనాడు ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరయి పై దావా నందు మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో పై నెంబరు దావా మీ పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదాతేది: 02-12-2024 **By**
P.V. Suryanarayana
Advocate,
Plot No. 55, 1st Road,
Municipal Employees Colony,
Vijayawada-10.

IN THE COURT OF THE HON□BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:NANDIGAMA
I.A.NO.46 /2024 IN O.S.No. 36 / 2023

BETWEEN:
Banaru Srinivasa Rao
□ Petitioner /Plaintiff
And
Suryadevara Poornaiah @ others
□ Respondent/ Defendant

To
D-2 Yanamadula Gopi S/o Venkateswara Rao, Hindu, Aged about 39 years, rice Business, R/o Door No.2-78, Rudravaram Village, Nandigama Mandal, NTR District.

పై నెంబరు ఓ.ఎస్. లో మీరు 2 వ రెస్పాడెంటు అయివుండి, మీకు పలుమార్లు నోటిసులు పంపించి యున్నను నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు 2వ రెస్పాడెంటు అయిన మీకు పత్రికా ప్రకటన ద్వారానోటిసు అమలు చేయుటకుగాను 14.11.2024 వ తేదినకు తమరి హాజరు నిమిత్తం వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తేదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో.

ఇట్లు
షేక్ కరిముల్లా,
న్యాయవాది, నందిగామ
సెల్ నెం.9949119011.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

తాడిగడప బ్రాంచి (11931)
పెనమలూరు మండలం,
కృష్ణా జిల్లా - 521137. ఎ.పి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : అప్లికెంట్స్ : 1) శ్రీమతి తాళ్ళపనేని స్వర్ణ కుమారి, భర్త : టి. వెంకటేశ్వర్లు, డి.నెం. 1-41, కూచివారిపల్లి, రాజంపేట, కడప, ఎపి - 516115, **2) శ్రీమతి తాళ్ళపనేని స్వర్ణ కుమారి**, భర్త : టి. వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం. 502, 4వ అంతస్తు, సాయి నివాస్ అపార్ట్‌మెంట్స్, గూడవల్లి (గ్రా), విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఎపి-520002. **3) శ్రీమతి తాళ్ళపనేని హిమలత**, భర్త : జయంత్ బోడేపూడి, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, ఆంజనేయ గుడి దగ్గర, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణా జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) (ఇకనుండి SARFAESI చట్టం 8 (6) - హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-05-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 07-08-2024**న అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ తెలుపబడిన ఆస్తి విక్రయానికి నిర్ణయించిన **రిజర్వుధర రూ. 27,70,000/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)** సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఎ) ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-05-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (**SARFAESI** చట్టం, 2002, సెక్షన్ 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ -ఎ : ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్, గూడవల్లి గ్రామం, సమీప డి.నెం. 2-19, కొత్త ఆర్.ఎస్.నెం. 42/3సి, పాత ఆర్.ఎస్.నెం. 42/4 వద్ద మొత్తం 1923.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త వాటా 54.25 చ॥గ॥లు. **హద్దులు : తూర్పు :** జె. చిన్న వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** గూడవల్లి - ఉప్పులూరు (ఆర్ & బి) రోడ్డు, **పడమర :** జె. రామకృష్ణ గారి ఆస్తి, **ఉత్తరం :** జె. రామకృష్ణ గారి ఆస్తి.

షెడ్యూల్-బి : పైన తెల్పిన మొత్తం స్థలం నందు నిర్మించిన 'సాయి నివాస్ అపార్ట్‌మెంట్' నందు నాల్గవ అంతస్తులో ప్లింత్ ఏరియా 772 చ॥అ॥లు, కామన్ ఏరియా 215 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 140 చ॥అ॥లతో ఫ్లాట్ నెం. 502కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 29-10-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం : తాడిగడప **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

తాడిగడప బ్రాంచి (11931)
పెనమలూరు మండలం,
కృష్ణా జిల్లా - 521137. ఎ.పి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : 1) శ్రీమతి తాళ్ళపనేని హిమలత, భర్త : జయంత్ బోడేపూడి, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, ఆంజనేయ గుడి దగ్గర, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణా జిల్లా - 520004, ఆంధ్రప్రదేశ్. **2) శ్రీ జయంత్ బోడేపూడి,** తండ్రి : బి. వెంకటరావు, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, ఆంజనేయ గుడి దగ్గర, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, రామవరప్పాడు, కృష్ణా జిల్లా - 520004, ఆంధ్రప్రదేశ్.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) (ఇకనుండి SARFAESI చట్టం 8 (6) - హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-04-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 08-07-2024**న అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ తెలుపబడిన ఆస్తి విక్రయానికి నిర్ణయించిన **రిజర్వుధర రూ. 37,70,000/- (అక్షరాలా ముప్పై ఏడు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)** సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఎ) ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-04-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (**SARFAESI** చట్టం, 2002, సెక్షన్ 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ -ఎ : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, వై.ఎస్.ఆర్. తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి, క్యాపిటల్ హాస్పిటల్ దగ్గర, డి.నెం. 2-106ఎ, ఆర్.ఎస్.నెం. 409 వద్ద 508.20 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త వాటా 49.0 చ॥గ॥లు. **హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** బోడె శేషగిరి రావు గారి ఆస్తి, **పడమర :** తోటకూర సూర్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం :** దోనేపూడి శ్రీమన్నారాయణ గారి ఆస్తి.

షెడ్యూల్-బి : పైన తెల్పిన మొత్తం స్థలం నందు నిర్మించిన 'గణేష్ రెసిడెన్సీ' నందు నాల్గవ అంతస్తులో ప్లింత్ ఏరియా 908 చ॥అ॥లు, కామన్ ఏరియా 227 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 140 చ॥అ॥లతో ఫ్లాట్ నెం. 501కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 29-10-2024 **అధీకృత అధికారి**
ప్రదేశం : తాడిగడప **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

వరద సహాయక పరికరాలు అందజేత

పరికరాలు అందజేస్తున్న ఓఎన్‌జిసి అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వరద బాధితులను ఆదుకునేందుకు ఓఎన్జిసి స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. గురువారం ఓఎన్జిసి ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను నగరంలోని వారి చాంబర్లో మర్యాదపూర్వ కంగా కలిసి 11,78,300 రూపాయల విలువచేసే వరదల సమయంలో ఉపయోగపడే లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్, సిగ్నల్ లైట్లు, డ్రాగన్ లైట్లు, హ్యాండ్ మైకులు, పిఏ సిస్టం, తాళ్లు, రంపాలు తదితర వస్తువులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ వస్తువులను జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వర్షాలు వరదల సందర్భంగా దెబ్బతిన్న నందివాడ, తోట్లవల్లూరు, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల్లో వరద బాధితులకు వరద సహాయక చర్యల్లో భాగంగా ఈ వస్తువులను వినియోగించాలని జిల్లా కలెక్టర్కు ఓఎన్జిసి ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం వరదల సమయంలో ఆదుకునే వివిధ రక్షణ పరికరాలు, వస్తువులను అందించడానికి ఉదార స్వభావంతో ముందుకు రావడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి హెచ్ఆర్ రామారావు, అసెట్ సపోర్ట్ మేనేజర్ శ్రీనివాసు, ప్రణాళిక శాఖ సీఈవో కోట్ల శివశంకరరావు, స్మార్ట్ ఆంధ్ర ప్రదేశ్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి శ్రీరంగం శేషాద్రి, సిపిఓ గణేష్ కృష్ణ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాలపాలెంలో ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్ వలన ఉప్పులేటి సుదర్శన్ ఇల్లు కాలిపోయింది. విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజికవేత్త తూము మధుసూదన్ రావు, సీనియర్ దళిత నాయకులు మద్దాల వీరస్వామి చేతుల మీదుగా వారికి 2500 రూపాయలతో 25 కేజీల రైస్ బ్యాగ్, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, చింతపండు, కారము, ఉల్లిపాయలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో వి రుద్రవరం మాజీ సర్పంచ్ తూము రామారావు, మాజీ వైస్ సర్పంచ్ తూము నాగేశ్వరరావు, రాగోలు కోటేశ్వరావు, మద్దాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నైపుణ్య గణన సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామాలలో యువత నైపుణ్య గణన సర్వే పక్కాగా చేపట్టాని ఎంపీడీవో జీవిసి వి శేషగిరిరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ సిబ్బందికి యువ తనైపుణ్య గణన సర్వేపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి 15 నుండి 59 సంవత్సరాల వయస్సు లోపు వారి నైపుణ్యత వివరాలు సేకరించాలన్నారు. మండలపరిధి 10 గ్రామాలలో నిర్దేశిత వయస్సు కలవారు ఈఅవకాశం సద్వినియోగం చేసుకుని సచివాలయ సిబ్బం దికి సహకరించా లన్నారు. డీఎల్డీవో ఎస్.రాజేశ్, చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ కోటేశ్వరరావు పాల్గొని పలు సూచనలు చేశారు.

బాలికల వసతి గృహం తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు బీసీ డైట్ కళాశాల బాలికల వసతి గృహాన్ని మండల తాసిల్దార్ లోకరాజు, ఎంపీడీవో విజయసారథి గురువారం సందర్శించారు. ఇటీవల జిల్లా జడ్జి హాస్టలను ఆకస్మిక తనిఖీ చేసిన కొన్ని సమస్యలను ఆమె దష్టికి బాలికలు తీసుకువెళ్లారు. ఈ నేపథంలో అధికా రులు విద్యార్థులతో హాస్టల్లో గల సమస్యలపై మాట్లాడుతూ డోర్లు, లైట్లు పంచాయతీ నిధులతో సమకూరుస్తామని తెలిపారు. భవనం స్లాబ్ శిథిలావస్థలో ఉండటంతో దాని నిర్మాణంపై బీసీ వెల్ఫేర్ కు సమాచారాన్ని తెలియపరచి నిర్మాణం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎండి ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి ఎలీషా రావు, ఆర్ ఐ శివకుమార్, వీఆర్వో ప్రకాష్, డైట్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జెసి

మాట్లాడుతున్న జెసి గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దీపం-2 పథకంతో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ వినియోగదారులను కోరారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ దీపం-2 పథకం వినియోగంపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా గ్యాస్ కనెక్షన్ కలిగి రేషన్, ఆధారు కార్డులు ఉన్న ప్రతి వినియోగదారుడు దీపం 2 ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కు బ్యాంకు ఖాతా, రేషన్, ఆధార్ కార్డు తప్పనిసరిగా అనుసంధానం అయి ఉండాలన్నారు. గ్యాస్ కనెక్షన్ తో బ్యాంక్ ఖాతా వివరాలు అనుసంధానం కాకపోయి ఉంటే గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వినియోగదారుడి గహం వద్దే ఈ కేవైసీ చేసుకుంటారని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందుటకు వినియోగదారుడు మొదట ఖాళీ గ్యాస్ సిలిండర్ ను బుక్ చేసుకుని నగదు చెల్లించాల్సి ఉంటుందని, సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ నగదు మొత్తం నేరుగా లబ్ధిదారుడి ఖాతాకు జమ అవుతుందన్నారు. ఈ పథకం పొందుటలో వినియోగదారులకు ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేసి తమ సందేహాలను నివత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారిణి వి పార్వతీ పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : న్యాయవాదులపై ఆక్రమంగా కేసులు బనాయించడం, దాడిలు చేయడం తగదని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొల్లవరపు అజయ్‌బాబు అన్నారు. గురువారం ఏలూరురోడ్డులోని న్యాయస్థానం సముదాయల వద్ద బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు, అసోసియేషన్ సభ్యులు చోరగుడి కుటుంబరావులు మాట్లాడుతూ నందిగంలోని బార్ అసోసియేషన్ సభ్యుడు నడూరి శ్రీరామమూర్తిపై దాడి చేసి తిరిగి అయనపైనే పోలీసులు కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాదులు మీద దాడిలు జరిగినప్పుడు తక్షణమే చర్యలు తీసుకునే పోటక్షన్ యాక్టును అమలు చేయాలని కోరారు. మాజీ అధ్యక్షులు తుమ్మలచర్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు వీరబత్తిన సుధాకార్, సిహెచ్ సూర్య రావు, షయ్యద్ అజీమ్, నత్త జోజిబాబు పాల్గొన్నారు.

భూసమస్యలపై గ్రామ సర్వే

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని శేరి దగ్గుమిల్లి సచివాలయం గురువారం భూసర్వే సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో రైతులు సర్పంచ్ జన్ను లక్ష్మి రాణి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పంట భూముల్లో రీసర్వేలో ఎలాంటి తప్పులు ఉన్న గ్రామ సభ లో అధికారులకు తెలియజేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, వీఆర్వోలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : నిత్యావసరాల ధరలను తగ్గించా లని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు (ఆదివాసీ) బాణావత్తు భుజంగం నాయక్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని కూడేరులో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీ లను ఇచ్చి హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

నిర్ణీత సమయానికి పోర్టు పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

బందరు పోర్టులపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల పురోగతి, భూ సమస్యలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఆయన పోర్టు నిర్మాణ దశల్లోని విభాగాల వారీగా పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2025 నాటికి పోర్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో ప్రత్యేక దష్టి పెట్టి ఆ సమయానికి పూర్తి చేయాలన్నారు. పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అధిక మొత్తంలో అవసరమైన యంత్రాలు, మ్యాన్ పవర్ ఉపయోగించాలని ఆయన అధికారులకు సూచించారు. పనుల పురోగతిని పరిశీలించేందుకు త్వరలో పోర్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శిస్తానన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డీఆర్ఓ శ్రీదేవి, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాస్, ఏపీ మారిటైమ్ బోర్డు డిప్యూటీ డీఈఈ ఎం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

లౌలేష్ (ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం : ప్రమాదవశాత్తూ విద్యుత్ ప్యానెల్ బోర్డు మీద పడటంతో ఉత్తరప్రదేశ్ కు చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు మరణించాడు. ఎస్సై చావా సురేష్ కథనం ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లౌలేష్ (20) ఐదు నెలలుగా వీరపనేని గూడెంలో గల ఇండస్ట్రీలు ఏరియాలో ఒక కంపెనీలో ఒప్పంద కార్మికునిగా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మరొక హెల్పర్ సహాయంతో రిమోట్ కంట్రోల్‌తో అనుసంధానమై ఉన్న ఒక క్రేన్ తో అక్కడ తయారయ్యే డెలివరీకి సిద్ధంగా ఉన్న ఒక ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డును కదిలిస్తుండగా తన చేతిలో ఉన్న రిమోట్ పొరపాటున నేలపై పడిపోయింది. దాంతో రిమోట్ కంట్రోల్‌తో అనుసం ధానం తొలగిపోయిన క్రేన్ ఒక్కసారిగా పక్కకు జరగింది. దాంతో అది మోస్తున్న ఎలక్ట్రిక్ ప్యానెల్ అదుపుతప్పి కింద పడబోతుండగా లౌలేష్ దాన్ని ఆపబోయాడు. దాని బరువు ఆపుకోలేక లౌలేష్ కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో హుటాహుటిన అతని సహ ఉద్యోగులు యాజమాన్యం అతన్ని పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని వెలివోలు వద్ద కరకట్టపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీపురం పంచాయతీ రామానగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మేకా భాస్కర్ కుమారులు భానుప్రకాష్, శశిధర్గాయపడ్డారు. ద్విచక్ర వాహనంపై విజయవాడ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. స్థానిక టీడీపీ నాయకులు మురాల నాగేశ్వరరావు, బొల్లా రవి గమనించి చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం క్షతగాత్రులను విజయవాడ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ప్రమాద సంఘటన విషయాలు తెలుసుకున్న సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, టీడీపీ నేత మేడికొండ రవి వైద్యశాలకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మృతిచెందిన పూర్ణచందర్రావు

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పోల్ రాజ్ కాలువలో యువకుడి మృతదేహం గురువారం లభ్యం అయింది. గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన అన్నం పూర్ణచందర్రావు (32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఇటీవల అతని తండ్రి సత్యనారాయణ రామప్రసాద్ మృతి చెందడంతో మనస్థాపానికి గురి అయినట్లు చెబుతున్నారు. ఉయ్యూరులో ఒక ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తూ నిత్యం వెళ్లి వస్తున్నాడు. అయితే బుధవారం తిరిగి రాలేదు. బంధువులు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టగా సమీపంలోని కాలువలో పూర్ణచంద్రరావు మృతుదేహం లభ్యమ యింది. దీనిపై గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ఏరియా ఆసుపత్రికి కి తరలించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చల్లపల్లి సిఐ ఈశ్వరరావు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు స్థానికనాగార్జున పబ్లిక్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ పై పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పారు. ఎవరైనా మిమ్మల్ని అసభ్యకరంగా మాట్లాడినా, ప్రవర్తించినా వెంటనే ఉపాధ్యాయులకు, మీ తల్లిదండ్రులకు, పోలీసలుకు వెంటనే తెలియపరచాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే కలిగే అనర్థాల గురించి, బైక్ స్టంట్స్ చేయడం వలన జరిగే ప్రమాదాల గురించి, విద్యార్థులకు వారికి అర్థమ య్యే రీతిలో ట్రాఫిక్ రూల్స్ గురించి చెప్పి వారికి అవగాహన కల్పించారు. సబ్ ఇన్స్పెక్టర్ పివిబాల సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి

పశ్చిమ కార్పొరేటర్లతో ఎంఎల్ఎ సుజనా

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసి పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు. గురువారం తాడిగడపలోని తన కార్యాలయంలో ఎన్డీఏ కూటమి కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సుజనా చౌదరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు డివిజన్లలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. పశ్చిమలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, అబ్దుల్ హర్షద్, అప్పాజీరావు, మైలవరపు రత్నకుమారి, అత్తులూరి ఆదిలక్ష్మి, మైలవరపు మాధురి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

'పశ్చిమ' అభివృద్ధిపై సమీక్ష

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, ఇంజనీరింగ్ పట్టణ ప్రణాళిక, తాగునీటి సరఫరా, ఆరోగ్యశాఖ తదితర విభాగాల సంబంధిత అధికారులతో చర్చించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, రహదారుల విస్తరణ, కొండ ప్రాంతాలలో చేయవలసిన అభివృద్ధి, సంక్షేమంపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, సిటీ ప్లానర్ ప్రసాద్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, అసిస్టెంట్ కమిషనర్ హెలెన్, ఇఇ వెంకటేశ్వర రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వార్డు కమిటీలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావుకు వార్డు కమిటీల ఏర్పాటుకై కర్లపాటి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ మొదటి సమావేశం నుండి మూడు నెలలలోపు ప్రతి మున్సిపల్ వార్డుకు ఒక వార్డ్ కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికి అమలుకు నోచుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు, మున్సిపల్ శాఖ మాత్యులు పి.నారాయణకు మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టాక్స్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీల్లో కాకతీయ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో నందిగామ చెందిన కాకతీయ స్విమ్మింగ్ అకాడమి విద్యార్థి విజేతగా నిలిచి

మూడు బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో 68వ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు పలనాడు జిల్లాలోని నరసరావుపేటలో నిర్వహించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు నందిగామ నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో ఎస్ కీర్తన్ కాకతీయ విద్యార్థి మూడు బంగారు పతకాలు గెలుపొందారు. స్విమ్మింగ్ పోటీ విభాగాల్లో బ్యాక్ స్ట్రోక్ 100 మీటర్ల విభాగంలో మొదటి స్థానం, బ్యాక్ స్ట్రోక్ 50 మీటర్ల విభాగంలో మొదటి స్థానం, ఫ్రీ స్టైల్ 50 మీటర్ల విభాగంలో మొదటి స్థానం సాగించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మరియు విజేతగా నిలిచిన విద్యార్థికి, కాకతీయ విద్యాసంస్థల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, కాకతీయ డైరెక్టర్ కాపా కార్తికేయ, సుష్మా , ప్రిన్సిపల్ సత్యమూర్తి , ఉపాధ్యాయులు, మరియు స్విమ్మింగ్ కోచ్ గోపీచంద్, బహుమతులు గెలిచిన ఎస్.కీర్తన్‌కి అభినందనలు తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని వెదురు బీడం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు, విద్యార్థులు గురువారం

మైలవరం నుండి నూజివీడు వెళ్లేరహదారి వెదురు బీడం బస్టాప్ వద్ద నూజివీడు వెళ్ళు న్న బస్సును ఆపిధర్నా నిర్వహించారు. గతంలో బస్సు సౌకర్యం ఉండని ఇటీవల బస్సును నిలిపివేచారని దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, తో పాటు పలువురు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్వర్ట్ పనులను త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50డివిజన్ కల్వర్టు మరమ్మత్తుల పనులు గొల్లపాలెం గట్టు బూస్ట్ వద్ద రాఘవరెడ్డి రోడ్డు అబ్దుల్ ఖాదర్ వద్దా చేపట్టడం జరిగిందని. వీటిని త్వరితగతిన పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం డివిజన్ పర్యటనలో భాగంగా పనులను కార్పొరేటర్ బి. సత్యబాబు పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని విఎంసి సిబ్బందికి తెలియజేశారు. మిగిలిన రోడ్డు రిపేర్ల పనులు కూడా త్వరగా ప్రారంభించాలని ఈఈ వెంకటేశ్వర్ రెడ్డికి తెలియచేశారు. స్థానిక ప్రజలు శంకర్, బి. దుర్గారావు, వర్క్ ఇన్స్పెక్టర్ వర్మచ కాంట్రాక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వేరుశెనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలలో భాగంగా నూనె గింజల్లో వేరుశనగ రకం టి.సి.జి.ఎస్ 1694 (విశిష్ట) విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మరియు కెవికె అధిపతి డాక్టర్. కే. అచ్యుత రాజు వేరుశనగ పంట శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంటల విత్తన శుద్ధి ప్రాముఖ్యత, విత్తనం సమగ్ర పోషణ యాజమాన్యం, నేల తయారీ విధానం, సూక్ష్మ పోషక యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ వెంకటరెడ్డి, కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్. పి.ఎం శివ ప్రసాద్ పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి, జయంతిపురం క్లస్టర్ లలో వెలుగు మిత్రలకు గురువారం అల్ సబ్జెక్ట్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వి ఎస్ హెచ్ గ్రూపులు క్రమం తప్పకుండా రుణాలు చెల్లించాలని సకాలంలో రుణాలు చెల్లించడం వలన వడ్డీ తక్కువ పట్టడంతో పాటు, త్వరగా తమ రుణాలు తీరతాయని, ప్రతినెల ఎస్ హెచ్ జి లు సమావేశం అవ్వాలని, గ్రూప్ రికార్డులు తప్పనిసరిగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయాలని గిరిజనుల ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఎ.కొండూరు అడ్డరోడ్డు నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డును బాగు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులు రోడ్డుపై ఉన్న గుంతల వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఉండటంతో ప్రయా ణం చేయాలంటే ఇబ్బందిగా మారిందన్నారు. కుమ్మరి కుంట వంతెన కూలిపోవటంతో రాకపోకలు చేయాలం టే నరకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభు త్వం ఈ రోడ్డు ను నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం వచ్చి 4 నెలలు గడిచినా రోడ్డు ప్రస్తావనే రావడం లేద న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని చేయాలని డిమాండ్ చేసారు. ఎస్ ఎఫ్ ఐ నాయకులు కుమార్ నాయక్ మాట్లాడుతూ ఈ రోడ్డులో ప్రయాణం చేసేది గిరిజనులని, ప్రతి రోజు కం భంపాడు, ఇతర గ్రామాలు వెళ్లాలంటే గోతులు వలన ఆటోలు కానీ, ఇతర వాహనాలు ఏమి తిరగటం లేదని ఈరోడ్డు న వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గుంటలు వల్ల తరచూ యాక్సిడెంట్ లు అవు తున్నాయని, మూడు రోజుల క్రితం భూక్యా పటేల్ గుంటలో పడి మతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు పటేల్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మత్రియా తండా సర్పంచ్ ప్రెసిడెంట్ ఝాన్సీ, ఎం.నాగేశ్వరావు, కోటి, భరో తు, కేవలా, వెంకటేశ్వరావు, కొండూరు తండా, చైత న్య నగర్ తండా గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం సారా నియంత్రణకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు జరిపారు. గంపలగూడెం మండలం అమ్మిరెడ్డిగూడెంలో నిర్వహించిన దాడుల్లో కాపుసార కాయడానికి పొలాల్లో సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ వి ఎస్ ఎస్ వర్మ తెలిపా రు. కాపుసారా తయారీ చట్టవిరుద్ధమని, ఇందుకు ప్రయత్నించే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపా రు. ఎక్సైజ్ ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలు జరిగినా ఒప్పుకోనని తిరువూరు ఆర్డీవో కుమారి కె.మాధురి పేర్కొన్నారు. గురువారం గంపలగూడెం మండలంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పెనుగొలనులో ఎండియు వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో 500 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్లు తేల్చారు. వెంటనే ఎండియు ఐ.తిరుపతిరావుపై కేసు నమోదు చేయాలని తాసిల్దార్ వడ్డేశ్వర రాజకుమారిని, డిటి శివనాగరాజులను ఆదేశించారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం దుర్గమ్మ దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా దుర్గగుడి అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం దేవస్థానంలో జరిగే నిత్యాన్నదానంలో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదం ఏర్పాట్లు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావుని ప్రత్యేకంగా అభినందించారు. వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రత్నరాజు ఉన్నారు.

10న ధన్వంతరి జయంతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరు సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారి బి రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎస్. సవితలతో పాటు ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు. భారతీయ వైద్యానికి మూల పురుషుడైన భగవాన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు.

కూటమిలో చిచ్చు రేపేందుకు తాపత్రయం : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసీపీ నేత విజయసాయిరెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడ వన్‌టౌన్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి ఎక్స్‌లో పోస్టు పెట్టారని, కూటమిలో చిచ్చు పెట్టాలని వైసీపీ నేతలు తెగ తాపత్రయ పడుతున్నారని అన్నారు. చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న విజయసాయిరెడ్డికి సిగ్గు లేదన్నారు.

ఆయుర్వేద వైద్యానికి పూర్వ వైభవం

కేరళ వైద్య నిపుణులు డాక్టర్ బిఎస్ రెడ్డి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పూర్వకాలంలో ఆయుర్వేదం చాలా ప్రాచుర్యం పొందిందని, ఇది క్రీస్తుపూర్వం నుండి ఉందని కేరళ వైద్య నిపుణులు డాక్టర్ బి.ఎస్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ నేటి జీవన విధానంలో మార్పు రావడంతో అనారోగ్య పాలవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వైద్యానికి కేరళ ఎంతో ప్రాముఖ్యత వహించిందన్నారు. ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానాన్ని కొంతమేర ఆధునికరించి కేరళ తరహా వైద్యాన్ని జగ్గయ్యపేట ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కేరళ వైద్యం ఎక్కువగా నొప్పులకు పనిచేస్తుందన్నారు. గత 20 సంవత్సరాల క్రితం ఈ నొప్పులు అనేది లేవని దీనికి గల ప్రధాన కారణం బోరుబావి నీళ్లు తాగటం అన్నారు. కేరళ వైద్యం నొప్పులు, కిడ్నీలో రాళ్లు, పక్షవాతం, గ్యాస్ ట్రబుల్, మొలలు, మెడ నొప్పి, తొంటి నొప్పి, కీళ్లవాతం వంటి వాటికి పనిచేస్తుందన్నారు. రోగులకు కారణం ఆహారపు అలవాటులో మార్పు మనిషి రోగాలకు గురికావడం అనేది ప్రధానంగా ఆహారపు అలవాటు అన్నారు, ఉప్పు అనేది మనిషి తప్పు ఏ జీవి కూడా వాడదని, ఉప్పు ఎక్కువగా వాడితే జబ్బులు వస్తాయని ఉప్పు వాడే వారు శరీర శ్రమ ఉంటే జబ్బులు

రావని కానీ ప్రస్తుతం శరీరక శ్రమ ఉండటం లేదని దీంతో జబ్బులు బారిన పడాల్సి వస్తుందన్నారు. సమయం, మానసిక, ఒత్తిడి, నిద్రను జయిస్తే మనిషి ఆరోగ్యంగా ఉంటాడన్నారు. సమయానికి ఆహారం తినటం, నిద్రపోవడంతో పాటు త్వరగా లేవటం వంటి వాటితో మనిషి ఆరోగ్యంగా ఉంటాడన్నారు. ప్రస్తుత కాలంలో ఆయుర్వేదాన్ని ఎక్కువగా అనుసరిస్తున్నారని ఈ ఆయుర్వేదం వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్ తక్కువగా ఉంటాయన్నారు. జగ్గయ్యపేటలో కేరళ తరపున ఆయుర్వేద వైద్య పట్టణ వాసులకు అందుబాటులో వచ్చిందని ఈ ఆయుర్వేదం వల్ల చాలామందికి వ్యాధులు నయం అవుతున్నాయన్నారు. ఈ వైద్యానికి వచ్చే వారికి తమ ఆసుపత్రిలో ఓపీ ఫీజు లేదని, మందులకు మాత్రమే డబ్బులు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఉచితంగా ఆయుర్వేద క్యాంపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్యాంపుల్లో ఆయుర్వేదం ప్రాముఖ్యత తెలియజేయడంతో పాటు ఉచితంగా రోగులను చూడటం వారికి ఉచితంగా మందులు ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7207122244, 7207122255 సంప్రదించాలని కోరారు.

అక్రమ తవ్వకాలకు అడ్డేది...

- తెంపల్లి, బల్లిపర్రులలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు
- రాత్రి వేళల్లో లారీలు, ట్రాక్టర్లలో తరలింపు
- ఓ నేత పేరుచెప్పి వ్యవహారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి, బల్లిపర్రులలో పోలవరం గట్లలో మట్టి లేకుండా పోతోంది. అక్రమ తవ్వకాలకు అడ్డే ఉండడం లేదు. రాత్రి వేళలో తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది పొక్లెయిన్ యజమానులు ట్రాక్టర్లతో మట్టి తవ్వి ఇటుక బట్టీలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు. ఖాళీ స్థలాలకు తోలేస్తున్నారు. రైతులు అడిగిన పారెడు మట్టి వేయడం లేదని చెప్తున్నారు. మట్టి కొందరికి కాసుల వర్షం కురిపిస్తుందని, అధికారుల అండదండలతో ఈ అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా చేస్తున్నారని స్థానిక రైతులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళలో తవ్వకాలు చేశారు.రాత్రివేళల్లో పొక్లెయిన్ పెట్టి మట్టి తవ్వేస్తున్నారు. పగటిపూట యంత్రం తీసుకెళ్లి పక్కనే తోటల్లో పెట్టేస్తున్నారు. ఈ తవ్వకాలకు అనుమతులు లేవని పోలవరం అధికారులు చెబుతున్నా గాని మట్టి యథేచ్ఛగా తరలిపోతుంటే చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యాడు. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మళ్లీ దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకురావడం కొసమెరుపు. శాఖాపరమైన అనుమతులు లేవు. అదేమంటే ఓ నేత పేరు చెప్పుకొని ఈ దందాకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. రూ. లక్షల విలువైన ఎర్ర బంగారం ఇప్పటికే ఆక్రమార్కుల పాలైన విషయం అందరికీ తెలిసిందే. అందులోనూ మొన్నటి వరకు వైసీపీ నాయకుల పాత్ర ఉందని గ్రామ రైతు నాయకులు చెబుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయినా ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వదిలివేయటం అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత శాఖ అధికారి కూడా పర్యవేక్షణ లేకుండా పోయింది. అక్రమార్కులకు మట్టిని అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారనే వాదన ఉంది.

మట్టి దొంగలకు ప్రభుత్వమే దారులు తెరిచినట్లుగా ఈ వ్యవహారం ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో ఉన్న ఇటుక బట్టీలను తరలించి ఎకరాల్లో మేటలు వేస్తున్నారు. ఇది సీజన్ కావడంతో ఇటుక బట్టీల నిర్వాహకులు మట్టిని కొనుగోలు చేసి పెద్ద కొండలుగా నిలువ చేసుకుంటున్నారు. విడతల వారీగా మట్టిని మాయం చేస్తున్నారు. మట్టి తవ్వకం దారులు గ్రామాల పరిధిలోని అధికారులను మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శ ఉంది. వారికి మామూళ్లు ఇచ్చి దర్జాగా మట్టి కొట్టేస్తున్నారు. ఈ విషయమై ఓ గ్రామస్థాయి అధికారికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. ఇంకో అధికారిని అడిగితే అనుమతుల గురించి మాకు ఏం తెలియదు అన్నట్టు మాట్లాడారు. తవ్వకందారు అధికారులను గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలను ప్రోత్సహిస్తున్నాడనే వాదన ఉంది. ఇప్పటికైనా ఈ మట్టి దొంగలపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

రాత్రి వేళలో తవ్వుతున్న దృశ్యం

తవ్విన మట్టి

నిత్యావసర సరుకులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిత్యావసర సరుకులను దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టిస్తే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యాపారస్తులను హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో కందిపప్పు బియ్యము సన్ఫవర్ ఆయిల్ ,పామాయిల్ టమోటా ఉల్లిగడ్డలు తదితర నిత్యవసర సరుకుల ధరలు బహిరంగ మార్కెట్లో, రైతు బజార్లో ఎలా ఉన్నాయని వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు నిత్యవసర సరుకులను ప్రజలకు విక్రయించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో ధరల్లో ఏమాత్రం తేడా వచ్చిన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.నాణ్యత విషయంలో కూడా రాజీపడరాదని సూచించారు.కావాలని అక్రమంగా నిల్వ ఉంచి కత్రిమ కొరతను సష్టించి అధిక ధరలకు విక్రయించాలని చూస్తే ఉపేక్షించేది లేదని, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడరాదని స్పష్టం చేస్తూ అందులకు బాధ్యులైన వారి పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సరసమైన ధరలకు నిత్యవసర సరుకులను అందించాలని సూచించారు. ప్రస్తుతం రైతు బజారులో టమోటా కిలో 30 రూపాయల చొప్పున, ఉల్లిగడ్డలు కర్నూలు రకం కిలో 33 రూపాయలు చొప్పున, సోలాపూర్ రకం కిలో 42 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నామని మార్కెటింగ్ ఏడి నిత్యానందం కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానందం, సి టి ఓ వి వెంకటేశ్వరరావు, తూనికలు కొలతలు సహాయ అధికారి రాజేంద్రప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్ల, , రైతు సంఘాల హోల్ సేల్ రిటైల్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

రైతులకు సర్టిఫికెట్లు అందజేత

సర్టిఫికెట్లు అందజేస్తున్న చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-గన్నవరం : పాడి అభివద్ధి చెందితేనే రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తుందని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మూడు రోజులుగా గన్నవరంలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ లైఫ్ స్టాక్ కాంప్లెక్స్ లో ఎస్ఎస్ సి సబ్ ప్లాన్ కింద రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో కష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, వెటర్నరీ కాలేజ్ అసోసియేట్ డీన్ పివిఎస్ కిషోర్, చేతుల మీదుగా శిక్షణ పూర్తి చేసుకున్న 13 మంది రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణకు యువత రావడం అభినందనీ యమని ఆంజనేయులు పేర్కొన్నారు. పశు పోషణపై ఆసక్తి పెరగాలన్నారు. పాడి అభివద్ధి చెందితేనే రైతు కుటుంబాలు బాగుంటాయన్నారు. పాడి పశువుల అభివద్ధికి వెటర్నరీ యూనివర్సిటీ వైద్యులు వైద్య సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వెంకట శేషయ్య నరేంద్రనాథ్, శ్రీ వాణి, ఆశాలత, హరి పాల్గొన్నారు.

మేడం క్యూరీ, సివి రామన్, ఎన్జీ రంగాలకు నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రంలలో నోబెల్ పురస్కారం పొందిన ఏకైక మహిళా మేడం క్యూరీ అని కృష్ణా విశ్వవిద్యాలయం రేక్టార్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీ, కృష్ణా విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మేడం ఖ్యురి, సర్ సివి రామన్, ఆచార్య ఎన్జి రంగా జయంతి సందర్భంగా యూనివర్సిటీ లో గురువారం వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యం తో కూడిన ఉన్నత విద్య వుంటేనే పరిశోధనలు వస్తాయన్నారు. యువశక్తి మన దేశానికి పెద్ద ఆస్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుందర కష్ణ, ఆచార్య మారుతి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, పరీక్షల నియంత్రణ అధికారి డా. వీర బ్రహ్మాచారి, డా. రాజశేఖర్ రెడ్డి, పలువురు సహాయ ఆచార్యులు, రాష్ట్ర సైన్స్ అకాడమి సిబ్బంది, పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్జీ రంగా 124వ జయంతి గురువారం ఘంటసాలలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్జీ రంగా చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేవీకే ప్రోగామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సత్యప్రియ లలిత, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు పాల్గొన్నారు.

బందరులోని కృష్ణావిశ్వవిద్యాలయంలో...

ఘంటసాల మండలంలో నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్, తదితరులు

11న ఉయ్యూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ , జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ – సీడాప్, నాక్ సంయుక్త అద్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 11 తేదీ సోమవారం ఉయ్యూరు బస్టాండ్ సమీపంలోని శ్రీలంక కాలనీలో గల నాక్ ట్రెనింగ్ సెంటర్‌లో "జాబ్ మేళా" నిర్వహించ నున్నట్లు జిల్లా వొకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి. నరేష్ కుమార్ సంయుక్తంగా తెలియజేసారు.ఈ జాబ్ మేళాలో, బిజెడ్ ఫిన్సర్వ్, పేటిఎమ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12, వేల నుండి రూ.17,500 ల వరకు పని అనుభవాన్ని బట్టి వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 79813 68429 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

నేడు కొండలమ్మ 16వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవ స్థానంలో ఈనెల 8వ తేదీ శుక్రవారం 16వ వార్షికోత్సవం కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాతకాల సమయంలో అమ్మవారికి అభిషేకం, ఉదయం పది గంటలకు అమ్మవారి వివిధ రకముల పుష్పాలతో అర్చన జరుగుతుందన్నారు. సాయంత్రం 5.30లకు పంచహారతులు కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

స్వచ్ఛ సుందర చల్లపల్లి

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ పరిశుభ్రతకు గ్రామస్థులు మరింతగా సహకరించాలని, స్వచ్ఛ సుందర చల్లపల్లి ఖ్యాతి ఇనుమడింప చేయాలని సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి కోరారు. గురువారం చల్లపల్లి బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం జరిగింది. డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ – డాక్టర్ టీ.పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు కలిసి బస్టాండ్ ఆవరణ, పరిసరాలు శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలు తొలగించారు. ఔట్ గేట్ దారిలో గోతులు పూడ్చారు. గార్డెన్లో మొక్కలు ట్రిమ్మింగ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, విశ్రాంత పశు వైద్యులు డాక్టర్ మాలెంపాటి గోపాలకష్ణయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ ఎన్.రామారావు, తగిరిశ సాంబశివరావు, ప్రభుత్వ ఉపాధ్యా యులు వాసుదేవరావు, సుభాషిణి, వేముల శ్రీనివాసరావు, వైద్య శాఖ ఉద్యోగి పల్నాటి భాస్కర్ – అన్నపూర్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు అడపా గురవయ్య, కోట పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులకు శిక్షణ

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంక మండలం వెలుగు కార్యాలయంలో వయోజన విద్యా శాఖచే చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించే శిక్షణా గురువారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఒ జె.కె.సీతా రామ కుమార్ మాట్లాడుతూ నాగాయలంక మండలంలో నిర్లక్ష్యరాసులను గుర్తించి, వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ నవంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు ఇస్తామన్నారు. అలాగే ఎంఇఒ రామారావు, వెలుగు ఎపిఎం కె.వై.దాసు పాల్గొన్నారు.

నూతన ఎపిఎంగా పాండురంగ ప్రసాద్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల వెలుగు నూతన ఏపీఎం గా ఎమ్ పాండురంగ ప్రసాద్ గురు వారం బాధ్యతలు తీసుకున్నారు. ప్రకాశం జిల్లా నుంచి వచ్చి నూతనంగా బాధ్యతలు తిసుకున్న ఏపీఎం ను వెలుగు సీసీ లు మహిళా మండలి సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తిరువూరు: విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన తిరువూరు మండలం చౌటపల్లి శివారు టేకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.

జి.కొత్తూరు గ్రామానికి చెందిన పగడాల వెంకటేశ్వరరావు (45) చుట్టుపక్కల గ్రామాల్లో కరెంట్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖకు చెందిన ఆ ప్రాంత లైన్మెన్ టేకులపల్లి గ్రామంలోని ఒక పొలంలో కరెంట్ పని చేయించేందుకు వెంకటేశ్వరరావును గురువారం విద్యుత్ స్తంభం ఎక్కించారు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ కు గురై వెంకటేశ్వరరావు మృతితిచెందాడు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువు లు, జి.కొత్తూరు గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో లైన్‌మెన్ అక్కడ నుండి పరారయ్యారు. దీనితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహాన్ని ఆటోలో తీసుకుని లక్ష్మీపురంలోని విద్యుత్ ఎఈ కార్యాలయానికి తీసుకొచ్చి ధర్నాకు ప్రయత్నించగా హుటాహుటీన వచ్చి అధికారులు ఆందోళనకారులతో చర్చలు జరిపారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8వ తేదీన విజయవాడ అలంకార్

ధర్నా చౌక్ సెంటర్లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తూర్పు నగర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక విజయవాడ బెంజ్‌సర్కిల్ కార్మికుల అడ్డా వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జరిగే ధర్నాలో కార్మికులు వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరరావు, దుర్గారావు, వెంకన్న, అశ్విని, నాని, కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని తగ్గించే అభ్యాసాలపై అవగాహన అవసరం : విమల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రమాదకరమైన పరిస్థితులను నివారించడానికి, మనలను ఉత్సాహంగా ఉంచడానికి ఒత్తిడి మనకు సహాయపడుతుందని, కానీ అధిక ఒత్తిడి లేదా చాలా ఒత్తిడితో

కూడిన సంఘటనలు ఒకేసారి జరగడం, ఊహించని ఒత్తిడితో కూడిన సంఘటన లేదా సుదీర్ఘమైన ఒత్తిడి మనలను దుర్బలంగా మారుస్తుందని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ సైకాలజీ విభాగం ప్రొఫెసర్ టి.డి.విమల అన్నారు. 'ఒత్తిడిని తగ్గించి, సంతోషాన్ని పెంచే ప్రచారం చేపట్టడం'లో భాగంగా ఈనెల 4 - 8 తేదీల మధ్య ఇంటర్నేషనల్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (యుకె) ఆధ్వర్యాన నమోదిత స్వచ్ఛంద సంస్థ చేపట్టిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒత్తడిని తట్టుకునే, స్వీకరించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. 2021 గాలప్ గ్లోబల్ ఎమోషన్స్ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 మిలియన్ల మంది ప్రజలు గతం కంటే 2020లో గణనీయంగా ఎక్కువ ఒత్తిడిని అనుభవించారని, ఇందుకు కారణంగా కోవిడ్-19 మహమ్మారే కారణమని పేర్కొన్నారు. ఒత్తిడి చాలా విభిన్న లక్షణాలను కలిగిస్తుందని, శారీరక, సామాజిక, మానసిక లక్షణాలపై ప్రభావం చూపుతుందన్నారు. ఒత్తిడిని సరిగ్గా నిర్వహించకపోతే తీవ్రమైన లేదా దీర్ఘకాలిక గుండె జబ్బులు, అధిక రక్తపోటు, నిరాశ లేదా ఆందోళన రుగ్మతలు వంటి ప్రధాన శారీరక లేదా మానసిక సమస్యలకు ప్రమాద కారకంగా ఉంటుందన్నారు. సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.శ్రవణ కష్ణ కుమారి మాట్లాడుతూ స్ట్రెచ్చింగ్ వంటి వ్యాయామలు చేయడం లేదా కేవలం నడవడం వల్ల వెంటనే ఒత్తిడిని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

'జై ద్వారకా క్యాంపెయిన్'కు సిఎం ప్రారంభోత్సవం

అమరావతి : 'జై ద్వారకా క్యాంపైన్'ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభించారు. 'ఇట్స్ సిక్స్‌త్ వావ్' సంస్థ ఆధ్వర్యంలో క్యాంపైన్‌కు తన వంతు సహకారం అందిస్తానని సిఎం తెలిపారు. ఈ సందర్భంగా అమరావతిలో నిర్వహకులు బ్రోచర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపైన్ నిర్వాహకులు, 'ఇట్స్ సిక్స్‌త్ వావ్' జనరల్ సెక్రటరీ రవీంద్రజిత్, కో ఆర్డినేటర్ కె. కోటేశ్వరరావు, క్యాంపైన్ ఎగ్జిక్యూటివ్ మోండి ప్రభు కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా అక్టోబర్ విప్లవ దినోత్సవం

పలుచోట్ల అరుణ పతాకాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో పలుచోట్ల సిపిఎం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం అక్టోబర్ విప్లవ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడలో అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం, శాంతినగర్, గవర్నర్‌పేట, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యాలయం తదితర ప్రాంతాల్లో వద్ద నేతలు అరుణ పతాకావిష్కరణలను ఆవిష్కరించారు. కార్యకర్తలు సిపిఎం అరుణ పతాకాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభల్లో బాబురావు మాట్లాడుతూ 107 ఏళ్ల క్రితం 1917లో సోవియట్ రష్యాలో దోపిడీ లేని నూతన సమాజానికి అక్టోబర్ విప్లవం ఊపిరి పోసిందన్నారు. పెత్తందారులు, సామ్రాజ్యవాదుల దోపిడీకి అడ్డుకట్ట వేసిందని, సమ సమాజ స్థాపనకు దారి చూపిందని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితో పలు దేశాల్లో ఎర్రజెండా నేతత్వంలో కార్మికులు, ప్రజలు తిరుగుబాటు చేసి ప్రజా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. తూర్పు యూరప్ దేశాలు, చైనా, వియత్నాం, క్యూబా తదితర

సింగ్‌నగర్‌లో...

దేశాల్లో ఆర్థిక సమానత్వ దిశలో అభివద్ధి సాధించాయని తెలిపారు. సోవియట్ సేనలు ఫాసిస్టు హిట్లర్ పాశవిక యుద్ధాలను తిప్పికొట్టాయన్నారు. ప్రపంచంలో శాంతిని నెలకొల్పటానికి చొరవ చూపాయని తెలిపారు. వర్ధమాన దేశాల్లో స్వాతంత్రోద్యమాలకు అక్టోబర్ మహా విప్లవం స్ఫూర్తినిచ్చిందన్నారు. అయితే నేటికీ పాశ్చాత్య దేశాల్లోని సామ్రాజ్యవాద పాలకులు కొత్త రూపాల్లో ప్రపంచాన్ని కబళించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బహుళ జాతి కంపెనీల పేరుతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారని విమర్శించారు. మత, ప్రాంత, జాతి, రంగు విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ మౌలిక సమస్యలకు పెట్టుబడుదారీ విధానం పరిష్కారం చూపలేక పోయిందన్నారు. వామపక్షాలు, అభ్యుదయ శక్తులు ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, నేడు అమెరికా తదితర సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా నికరమైన పోరాటం సాగిస్తున్నాయని తెలిపారు. భారత రాజ్యాంగం మౌలిక పునాదులను పరిరక్షించుకోవడంతో పాటు సమసమాజ స్థాపనకు మళ్లీ విశాల ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. కార్పొరేట్ల దోపిడీని అడ్డుకోవాలంటే సోషలిజమే ప్రత్యామ్నాయ మార్గమన్నారు. నరహంతక సామ్రాజ్యవాద యుద్ధాలకు అడ్డుకట్ట పడాలని, శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు, కోట కళ్యాణ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కె.దుర్గారావు, ఎం.సీతారాములు, సిహెచ్.శ్రీనివాస్, వై.సుబ్బారావు, టి.ప్రవీణ్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 7 రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా 22వ డివిజన్లో జెండాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కృష్ణ మాట్లాడుతూ సోషలిజం దాని విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు

సిపిఎం జిల్లా కార్యాలయంలో

బత్తుల చిన్నారావు, లక్ష్మణరావు, వాజా శ్రీనివాసరావు, తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పిఎన్ బస్టాండ్ సెంటర్, కంట్రోల్ రూమ్, నల్లగేటు సెంటర్, కృష్ణలంక ఎస్‌బిఐ బ్యాంక్ సెంటర్‌లోని సుందరయ్య ఆటో స్టాండ్‌లో జెండాలను నాయకులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి వి రూబెన్‌కుమార్, నాయకులు పైడి రాజు, రాఘవ, పి రామకృష్ణ, విజ్జి చిన్నారావు, గోపి, పానకాలు, సిద్దు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రపంచంలో మొట్టమొదటిసారి సోషలిస్టు విప్లవం సోవియట్ యూనియన్ సాధించడం ద్వారా దోపిడీ లేని సమాజాన్ని అసమానతలు లేని సమాజాన్ని సాధించుకోవడం జరిగిందని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు తెలిపారు. కొత్తపేటలోని నెహ్రూ బొమ్మ సెంటర్‌లో పతాకావిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. సిపిఎం సినియర్ నాయకులు పిళ్లా రాంబాబు పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ సిటీ సభ్యులు కె.సూరిబాబు, ఇవి నారాయణ. పి.సూరిబాబు. అప్పన్న, యస్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం యస్ అమరవరం గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో గురువారం ఎంఈఓ బి బాలాజీ తనిఖీలు చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదా అనే అంశంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్లమంలో స్కూల్ ఛైర్మన్ రోశయ్య పాల్గొన్నారు.

దురలవాట్లతో కేన్సర్ బారిన పడొద్దు

ప్రజాశక్తి-తిరువూరు: మద్యపానం, ధూమపానం, పొగాకు ఉత్పత్తులకు బాని సలై క్యాన్సర్ కు గురికావద్దని తిరువూరు అర్బన్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రేష్మా బేగం సూచించారు. గురువారం ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినో త్సవ సందర్భంగా తిరువూరులో వైద్యారోగ్య శాఖ ఆధ్వ ర్యంలో ప్రదర్శన నిర్వహించారు. దురలవాట్లతో అధిక శాతం ప్రజలు కేన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని, క్రమం తప్పని వ్యాయామం, శారీరక శ్రమ, మంచి ఆహా రపు అలవాట్లతో ఆరోగ్యకరంగా జీవించవచ్చని సూచిం చారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే రవి, హెల్త్ విజిటర్ ఎస్ కే ఆషాబీ, సచివాలయ ఆరోగ్య కార్యద ర్శులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు వెలంపల్లి సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: అమ్మఒడి పడకపోవడం వలన సరైన సమయంలో ఫీజ్ కట్టలేకపోవటంతో భవానీపురంకు చెందిన ఓ విద్యార్థినిని ప్రైవేటు కాలేజీ టిసి ఇచ్చి పంపించిన వైనం బుధవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పశ్చిమ వైసిపి నాయకులు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించి కాలేజ్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థినిని తిరిగి కాలేజ్‌లో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

సి.వి.రామన్‌కు నివాళి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ చిత్ర పటానికి ప్రధానోపా ధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి పూలమాలేసి నివాళులు అర్పించారు. జెవివి మండల ప్రధాన కార్యదర్శి డి. సుద ర్శన్ రామన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, రాము, ఎం. రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

11 వరకు కళ్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యశ్వర స్వామి వార్లకు శ్రీ క్రోధి నామ సంవత్సరా కార్తీక మాస స్కందషష్ఠి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సలాది వెంకట సుబ్బారావు గురువారం తెలిపారు. ప్రతిరోజు విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలతో పాటు త్రికాలముల యందు హోమాలు, బలిహారములు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గురువారం కావడి ఊరేగింపు (దుర్గా ఘాట్ నుంచి ఆలయం వరకు) శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవ బృందంచే అత్యంత వైభవంగా ప్రదర్శించడం జరిగింది. కార్తీక మాస స్కందషష్ఠి కల్యాణ మహోత్సవం పురస్కరించుకొని ఉదయం

6.30 నుంచి 11.30 వరకు క్షీరాభిషేకం మాత్రమే జరుగుతుందని తతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ బండి శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, మదన కుమార్, మురళీకష్ణ, గూడేల శ్రీను తదితరులు పాల్గొన్నారు. స్కంద షష్టి సందర్భంగా స్వాములు కావడి ఎత్తుకొని దేవస్థానంకి రాగా వారికి 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NANDIGAMA
O.S.NO. 8 OF 2015

BETWEEN:
Para Seetharathnam. ..Plaintiff.
Vs
Boddukolla Bala Swamy and others.
...Defendants

R-7 Boddukolla Aruna W/o late Lukasu, Hindu, aged about 60 years, R/o Chevitikallu Road, Sanjeeva Nagar, Kanchikacherla Village and Mandal, NTR District.
R-8. Boddukolla Vijay S/o late Bala Swamy, R/o Chevitikallu Road, Sanjeeva Nagar, Kanchikacherla Village and Mandal,NTR District.
R-9. Boddukolla Subba Rao S/o late Bala Swamy,Hindu, aged about 51 years, R/o Chevitikallu Road, Sanjeeva Nagar,Kanchi kacherla Village and Mandal, NTR District.
R-10. Boddukolla Marthamma W/o late not known, R/o Chevitikallu Road, Sanjeeva Nagar, Kanchikacherla Village and Mandal, NTR District.
R-11. Boddukolla Mariya W/o late not known, Hindu, aged about 47 years, R/o Chevitikallu Road, Sanjeeva Nagar, Kanchi kacherla Village and Mandal, NTR District.
R-12. Boddukolla Devamani W/o not known, R/o Bodada Vilalge,Veerullapadu Mandal, NTR District.
R-13. Boddukolla Joji Mery W/o not known, R/o Chandarlapadu Village and Mandal.,NTR District.
R-14. Boddukolla Swarupa W/o not known, R/o Chandapuram Village, Nandigama Mandal, NTR District

పై నెంబరు ఓ.ఎస్.లో మీరు 7వ నుండి 14 వ రెస్పాడెంటులు అయివుండి, మీకు పలుమార్లు నోటిసులు పంపించి యున్నను నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు 7వ నుండి 14 వ రెస్పాడెంటులు అయిన మీకు పత్రికా ప్రకటన ద్వారా నోటిసు అమలు చేయుటకుగాను ది.20.11.2024వ తేదినకు తమరి హాజరు నిమిత్తం వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తేదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో.

ఇట్లు
షేక్ కరిముల్లా,
న్యాయవాది, నందిగామ.
సెల్ నెం.9949119011

దాళ్వా సాగుకు అనుమతివ్వాలి : రైతుసంఘం

కృత్తివెన్ను మండలంలో పర్యటించి అవగాహన కల్పిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : దాళ్వా వరిసాగుకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు పర్యటించారు. కృత్తివెన్ను మండలంలో ముని పెడ, నీలిపూడి, కొమాళ్ళపూడి, శీతనపల్లి, కత్తివెన్ను, యెండపల్లి, అడ్డపర్ర తదితర గ్రామాల్లో నాయకులు పర్యటించారు. నాలుగు సంవత్స రాల నుండి బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వాపంటకు అనుమతులు లేకపోవడం వలన రైతులు, కౌలు రైతులు అపరాల పంట సాగు చేస్తున్నారన్నారు. 90 శాతం పైగా పంటకు అయిన ఖర్చులు, విత్తనాలు ఖర్చులు కూడా రాలేదని వాపో యారు. బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో పూర్తిగా సముద్ర తీర ప్రాంతం అవ్వడం వల్ల ఉప్పు శాతం ఎక్కు వగా పెరిగి పంటలు దిగుబడులు తగ్గిపోతున్నా యన్నారు. ఈ ప్రాంతం వరి పంట తప్ప, ఇతర ఏ పంటలు పండ వని , ప్రభుత్వం, జిల్లా కలెక్టర్‌కి, పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ స్పందించి బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వా వరిసాగు పంటకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కృత్తివెన్ను మండల రైతు సంఘం నాయకులు పుప్పాల నరసి ంహారావు, రైతులు బొండాడ సీతారామయ్య, పుప్పాల రాధాకష్ణ,తోటకష్ణ, అర్జంపూడి పాండు రంగారావు, నాగరాజు, కేతినేని సత్యనారాయణ, విన్నకోట సుబ్ర హ్మణ్యం, అర్జంపూడి సూరిబాబు, గంధం సుబ్బారావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని 104 సిబ్బంది మండల పరిషత్ అభివద్ధి అధికారిణి అనగాని వెంకటరమణకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా ఉద్యోగులు శ్యాంబాబు, జి నాంచారయ్య మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓకు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలని కోరారు, డి.యస్సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలిపారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాలలో 104లో పని చేస్తున్న సిబ్బంది డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ యంఆర్‌ఓ బి విజయప్రసాద్, ఇంచార్జి యంపిడిఓ శ్రీనివాస్ చందుకు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఘంటసాల 104 డ్రైవర్ ఏ శ్రీనివాసరావు, సిబ్బంది డి. సుబ్రమణ్యం మండల అధికారులను కలసి తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వాలేదని, కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందని వాపోయారు.

విద్యార్థులు రక్తదానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజిఅండ్ ఎస్ ఎస్ కళాశాలకు చెందిన 60మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఏజిఅండ్ఎస్ఎస్ కళాశాల, సిద్దార్థా మెడికల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, బ్లడ్ సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ జాస్మిన్ సుల్తానా శిబిరంలో పాల్గొని రక్తదానంపై అపోహలు తొలగించి అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల వయస్సు వారు జీవితకా లంలో 168 సార్లు రక్తదానం చేయవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ తెలియచేశారు. రక్తదానం చేసిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి కె.సత్యనా రాయణ, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ ఎండి నూర్, ఎన్సిసి ఆఫీసర్ పి.శ్రీరామ్ తేజ, అధ్యాపకులు ఎంఎల్ఎస్ కుమారి, ఆర్ వి శివరావు పర్యవేక్షించారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ప్రతి హామీ నెరవేరుస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి గూడూరు : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.గురువారం గూడూరు మండలం లేళ్ళ గురువు గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో గ్రామంలోని సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో లేళ్ళ గురువు గ్రామ సర్పంచ్ నరహరిశెట్టి మానస, గణేష్ దంపతులు వైయస్సార్ పార్టీ నుంచి ఎమ్మెల్యే కర్రృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, పుప్పాల భద్రయ్య, రాయపురెడ్డి శ్రీను, కుంబం నాగబాబు,నాగ, కుంబం శ్రీను పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమా వేశంలో ఎం.ఈ.ఓ.- 1 జి. జగన్ మోహన్‌రావు, ఎమ్ఈఓ-2 జి. గోపాల్ రావు పాఠశాలలో అమలు అవుతున్న వివిధ కార్యక్రమాలు, ఖచ్చితంగా అమలు పరచవలసిన కొన్ని ముఖ్య విషయాలపై ప్రధానోపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, నిర్దేశించిన సమయానికి నమోదు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం, పరీక్షలు అయిన వెంటనే విద్యార్థుల మార్కులు ఆన్లైన్‌లో నమోదు, విద్యార్థి ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ రిపోర్ట్‌లు), పాఠ్య పుస్తకాలు, పాఠశాలల్లోని టాయిలెట్ ఫోటోస్ ను పేరెంట్ కమిటీ మెంబెర్స్, సచివాలయ సిబ్బంది అప్లోడ్ చేయడం, మొదలైన అంశాలపై ప్రధానోపాధ్యాయులను పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రేపటి నుంచి కొత్త ఓటర్ల నమోదు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఈనెల 9,10, 23, 24 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన పౌరులందరూ తప్పనిసరిగా తమ ఓటు ను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఈనెల 9, 10, 23, 24 తేదీలలో శని,ఆదివారములలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, అందులో బూతు స్థాయి అధికారులు వివిధ రాజకీయ పార్టీల బూతు స్థాయి ఏజెంట్లతో కలిసి ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన వారు ఎవరైనా సరే 6,7, 8 దరఖాస్తు పారములను భర్తీ చేసి వారికి అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

స్కిల్ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి, గుడివాడరూరల్: రూరల్ మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిల్ సెన్సెస్ సర్వే 2024 పై ఎంపీపీ గద్దె పుష్ప రాణి అధ్యక్షతన ఎంపీడీవో విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో స్కిల్ సర్వే యాప్ ఉపయోగించు విధానం, యువత నైపుణ్యాలపై తీసుకోవలసిన సమాచారం పై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి శ్రీనివాసరావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు

కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కేన్సర్‌ను ముందుగానే గుర్తించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని డాక్టర్ ఎం యశస్విని తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా మండలంలోని విన్నకోట గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు, మద్యపానియానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తాతినేని వెంకటాద్రి, ఎం ఎల్ హెచ్ పి ధనలక్ష్మి, ఏఎన్ఎం నాంచారమ్మ, ఆశా వర్కర్లు నాగమణి విజయ్ కుమారి, 104 సిబ్బంది చార్లెస్ ప్రకాష్ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రైవేటు వైద్యశాలల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు కఠినంగా ఉంటాయని వేకనూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాహుల్ ప్రభాకర్ హెచ్చరించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమగ్ర బాలల సంరక్షణ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాహుల్ ప్రభాకర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, పుట్టబోయేది ఆడ మగ అనేది చెప్పరాదని సంబంధిత వ్యక్తులు కూడా ఆడ మగ అనేది అడగరాదని సూచించారు. అదేవిధంగా అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద కూడా సమగ్ర బాలల సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ పి శేషు కుమారి అధ్యక్షులు జరిగిన కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొని పలు సూచనలు చేశారు. బాలల చట్టాలు అయిన బాల్యవివాహాల నిరోధక చట్టం, లైంగిక వేధింపుల చట్టం, బాలల అక్రమ రవాణా, బాల కార్మికులు బాలల భిక్షాటన బాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేకనూర్ పిహెచ్ సి వైద్యులు డాక్టర్ రాహుల్ ప్రభాకర్ తో పాటు డిసిసియు సిబ్బంది ప్రేమలత శ్యామల చైల్డ్ హెల్ప్ లైన్ సూరిబాబు ఓ ఎస్ సి సిబ్బంది శిరీష ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వ్యాపారులకు రుణాలతో ఆర్థిక చేయూత

- గోదావరి, కృష్ణా కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ జీవన్

ప్రజాశక్తి-చల్లపల్లి : కాల్‌మనీ వ్యాపారుల బారిన పడకుండా వారికి రుణాలు ఇచ్చి ఆర్థిక చేయూత అందించేందుకు సంస్థ ను స్థాపించినట్లు గోదావరి, కష్ణా కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ మేడూరీ జీవన్ అన్నారు. చల్లపల్లి పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా ప్రారంభించిన గోదావరి, కష్ణా కో-ఆపరేటివ్ సొసైటీని చైర్మన్ జీవన్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవన్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారులు కాల్ మనీ బారిన పడకుండా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపడాలనే ముఖ్య ఉద్దేశంతో సొసైటీని స్థాపించినట్లు తెలిపారు. వినియోగదారుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీని ముందుకు తీసుకెళతామన్నారు. తమ సొసైటీలో బంగారంపై రుణాలు, మార్ట్ గేజ్ రుణాలు అందించడంతో పాటు లాకర్ సదుపాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి కష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 12 బ్రాంచ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సొసైటీ ద్వారా త్వరలో మండలానికి ఒక బ్రాంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక బ్రాంచ్ మేనేజర్ బుద్ధ మోహన కష్ణ కిషోర్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సేల్స్ అధికారి శివరామకష్ణ, లోన్ల విభాగం ప్రతినిధి వెంకటేష్, చింతా సత్యనారాయణ మూర్తి, కరమతుల్ల మహమ్మద్, హారేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-చల్లపల్లి/మొవ్వ : స్థానిక ఎస్‌విఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో బుధవారం రాత్రి జరిగిన యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల్లో మొవ్వ మండల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ నూతన అధ్యక్షులుగా యం.రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా యం.రత్నగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమీటిలో గౌరవ అధ్యక్షులుగా పి.రమేష్ బాబు, .సహాధ్యక్షులు వై.సతీష్,.సహ అధ్యక్షురాలు గా కె.నిర్మల, ప్రధాన కార్యదర్శి గా యం.రత్నగిరి, కోశాదికారిగా కె. శివ నాగ రాజు రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నేడు బందరుకు వైఎస్ షర్మిల రాక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల శుక్రవారం మచిలీపట్నం వస్తున్నారని కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొల్లు కృష్ణ తెలిపారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మచిలీ పట్నంలో ఈనెల 8వ తేదీన ఓబిసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితుడైన శొంఠి నాగరాజు ప్రమాణ స్వీకారంలో ఆమె పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్ రావు, మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అబ్దుల్ మతీన్, పీసీసీ సభ్యులు కోక ఫణి భూషణ్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ విస్సన్నపేట కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విస్సన్నపేట: యుటిఎఫ్ విస్సన్నపేట మండల నూతన కౌన్సిల్ సమావేశం పి.చైతన్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా ఎం.శ్రీనివాస్, పరిశీలకులుగా పి భవాని వ్యవహరించారు. మండల గౌరవ అధ్యక్షులుగా బి.వి.రామారావు, అధ్యక్షులుగా సిహెచ్ చంటిబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎ మురళి, ఉపాధ్యక్షులుగా ఈ నాగేశ్వరరావు, సహాధ్యక్షురాలుగా ఎ అనురాధ, ట్రెజరర్‌గా కె రాజశేఖర్, కార్యదర్శులుగా ఆర్ శ్రీనివాసరావు, బి రాజేంద్రప్రసాద్, పి కస్తూరి, లలిత, కే రంగా, సిహెచ్ లక్ష్మయ్య, బి కళ్యాణి, వి వెంకటేశ్వరరావు, వై సువర్ణరావులను ఎన్నుకున్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి-మైలవరం: విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న దోపిడీకి నిరసనగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పెంచిన విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లాంతర్లు పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కరెంట్ షాక్ ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి తగిన విధంగా ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై మోపిన 18 వేల కోట్ల భారాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, నాయకులు శీలం రామకృష్ణ, దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు, అన్నవరపు దుర్గారావు, మసను సుధాకర్, అక్కల ప్రసాద్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య ఎంజి రంగా 124వ జయంతి, డాక్టర్ చింతా కోటేశ్వరరావు జయంతి సందర్భంగా గాయత్రీ నగర్ వినయ్ అపార్ట్మెంట్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆచార్య ఎంజి రంగా, డాక్టర్ చింత రంగధామరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చింతా రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. బిపి, షుగర్, కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ మందులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోగినేని ధనశేఖర్, కొల్లి అజయ్ రమాకాంత్ మాట్లాడుతూ ఆచార్య ఎంజి రంగా 124 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని లక్ష్మి ఫౌండేషన్ సహకారం అందించారని అన్నారు. చింత రంగధామరావు సోదరులు చింతా కోటేశ్వరరావు వైద్య రంగంలో అగ్రగణ్యులు అని వైద్య సేవలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కోగంటి ప్రసాద్, వేమూరి కాళీ కష్ణ,దేవరపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్టర్ రమేష్ ఆసుపత్రిలో

నవజాత శిశువులకు శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఒడిషాకు చెందిన ఇద్దరు నవజాత శిశువులకు నగరంలోని ఆస్టర్ రమేష్ హాస్పటల్స్‌లో గుండె ఆర్టిరియల్ స్విచ్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నాదెళ్ల గిరిబాబు, చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవ్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ట్రాన్స్ పొజిషన్ ఆఫ్ గ్రేట్ ఆర్టరీస్ అనే హృదయ సంబంధిత వ్యాధి నవజాత శిశువులలో పుట్టుకతో వచ్చే అత్యంత క్లిష్టమైన వ్యాధి అన్నారు. ఈ వ్యాధిలో గుండె నుండి శరీరానికి వెళ్లవలసిన బృహద్ధమని, ఊపిరితిత్తుల నుండి వెళ్లవలసిన పుపుస ధమనిఅమరిక అపసవ్య దిశలో మారిపోవడం జరుగుతుందని తెలిపారు. దీని వల్ల శరీరానికి చాలా వరకు చెడు రక్తం ప్రసారమవుతుందన్నారు. సాదారణంగా నవజాత శిశువుల్లో వచ్చే గుండె వ్యాధికి మొదటి మూడు నుండి నాలుగు వారాలలోపు ఆపరేషన్ జరిగినట్లయితే జఠరికలు కుచించుకోనిపోవడం జరుగుతుందని ఇటువంటి పరిస్థితుల్లో ఆపరేషన్ చాలా క్లిష్టతరమవుతుందన్నారు. ఇటువంటి సర్జరీని రమేష్ హాస్పటల్స్ ప్రముఖ పిల్లల, గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిగురుపాటి భరత్ సిద్దార్ధ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆస్టర్ రమేస్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ సంక్లిష్ట జన్యుపరమైన గుండె లోపాలతో పుట్టిన చిన్నారులకు చికిత్స అందించడం అనేది అత్యంత సమన్వయంతో కూడిన అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ కార్డియాలజీ, కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జరీ, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితోనే విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చికిత్సను అందించిన చిన్న పిల్లల గుండె వ్యాధి నిపుణుల వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సమావేశంలో చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి ప్రకాష్, డాక్టర్ కత్తుల అనూష, గుండె శస్త్ర చికిత్సా వైద్య నిపుణులు డాక్టర్ చిగురుపాటి భరత్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ పవన్ పాల్గొన్నారు.

9 నుండి మోంట్‌జెనిత్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో ఈ నెల 9వ తేదీ నుండి మూడు రోజుల పాటు పటమట ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్లో 'మోంట్ జెనిత్- 2024' పేరుతో 35వ జాతీయ మోంట్ ఫోర్ట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి తెలిపారు. పటమటలోని ఎన్ఎస్ఎం పాఠశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్‌కు దేశంలోని వివిధ రాష్ట్రాలలోని మోంట్ ఫోర్ట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించి 3300 పాఠశాలల నుండి సుమారు 1500 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. బాస్కెట్‌బాల్, ఖో ఖో, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలను ఈ నెల 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తారన్నారు. 11వ తేదీన సోమవారం సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ బాలారెడ్డి, కరస్పాండెంట్ బ్రదర్ మాంటి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కృష్ణా యూనివర్సిటీ అంతర కళాశాలల కబడ్డీ (మహిళలు) పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ఎనిమిది జట్లు వివిధ కళాశాల నుంచి పాల్గొన్నాయి. ఈ పోటీలను ఎల్బీఆర్ సీఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు, వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

చేపల చెరువు సొసైటీ ఎన్నిక

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: కుదప చేపల చెరువుల సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉత్కంఠగా కొనసాగిన ఈ ఎన్నికలో అధ్యక్షులుగా బలగాని మోహనరావు, కార్యదర్శిగా గొల్లమందల గోపరాజు, ఉపాధ్యక్షులుగా గొల్లమందల చంద్రరావు, సభ్యులుగా గొల్లమందల రమేష్, కనపర్తి కృపానందం, గొల్లమందల కిషోర్, కనపర్తి సురేష్, బలగాని నారాయణ, బట్టగాని ఏసుపాదంలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా అఖిల వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ బి.మోహనరావు సారధ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

గంపలగూడెం తహశీల్దార్ రాజకుమారి

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు గంపలగూడెం తహసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. గురువారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించే క్రమంలో ఉన్నట్లు చెప్పారు. పది గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో మొత్తం 383 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. అందులో పాస్ పుస్తకాలు, ఎల్పిఎం తదితర అర్జీలు వచ్చినట్లు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన సమయం కేవలం 15 రోజులు మాత్రమేనని, అందుకు తమ సిబ్బంది ఎక్కువ సమయం వెచ్చించి పనిచేస్తున్నట్లు వివరించారు. ఈలోపే ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఓటర్ల నమోదు అర్జీలను పరిశీలించే కార్యక్రమంలో తమ సిబ్బంది నిమగ్నమైనట్లు చెప్పారు.

13న ఇసుక వేలం

ప్రజాశక్తి-కంచికచర్ల

మండలంలో సీజ్ చేసిన 105 టన్నుల ఇసుకకు ఈ నెల 13న స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలము నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జాహ్నవి గురువారం తెలిపారు. గండేపల్లి, మొగులూరు, నక్కలంపేట మరియు చెవిటికల్లు గ్రామములలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 105 టన్నుల ఇసుకను పోలీసులు గుర్తించి తహశీల్దార్ కార్యాలయంకు తరలించగా, సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడి సీజ్ చేసిన ఇసుకకు 13న మధ్యాహ్నం ఒంటి గంటకు తహసిల్దార్ కార్యాలయము వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహిళాభివృద్ధే లక్ష్యంగా మెప్మా కార్యకలాపాలు : మీనాక్షి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండున్నర దశాబ్దాల క్రితం ప్రారంభించిన స్వయం సహాయక సమూహాల పనితీరు ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకునేలా సభ్యులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి వారి లక్ష్యాలకు అనుగుణంగా సహకారం అందిస్తానని ఎన్టీఆర్ జిల్లా అర్బన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. మీనాక్షి అన్నారు. సమాఖ్య ప్రథమ సమావేశం నగరపాలక సంస్థ సర్కిల్-3 కార్యాలయంలో గురువారం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి.నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘాలలో సభ్యులందరూ పొదుపు కట్టుబడి అంశంలో క్రమశిక్షణతో ఉండటం, నిర్ణీత వ్యవధిలో నగదు జమ చేయడం, సహాయ సంఘాల డేటా నిర్వహణ, పిఎం స్వానిధి, పట్టణ సమాఖ్యల పనితీరు వంటి విషయాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య పదాధికాలు నజీమున్, త్రివేణి, లక్ష్మి, విజయవాడ పాలక సంస్థ పట్టణ మహిళా సమాఖ్య చెందిన

పదాధికారులు, నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, కొండపల్లి మున్సిపాలిటీల నుంచి ఆయా సమాఖ్యల పదాధికారులు, సాంకేతిక నిపుణులు డాక్టర్ ఫణి కుమార్, శేఖర్, సుజాత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.